MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 07-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



2లో

# దేవరకొండను అభివృద్ధి చేసే బాధ్యత నాది.

## దేవరకొండలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి..


దేవరకొండ టౌన్ డిసెంబర్ 06 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి...


రాబోయే రోజుల్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే మాడల్‌ను ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. వరి ఉత్పత్తి, శాంతి భద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య, వైద్య రంగాల్లో నంబర్1గా ఉన్న తెలంగాణను భవిష్యత్తులో మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా శనివారం రోజు ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ

# డబ్బున్న రాజకీయాలకు స్వస్తి

- పల్లెల్లో ప్రజా నాయకులకు పట్టం..
- ప్రజల మధ్య ఉండే వ్యక్తులను ఆదరించండి..
- ప్రజల్లో చైతన్యం.. గ్రామ అభివృద్ధికై ఆలోచన.
- మండలంలో అజ్జిలాపురం, శివన్నగూడెంలో ఇదే తంతు..

2లో



# ఎన్నికల నియమావళి పై అవగాహన

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామపంచాయతీ ఎన్నికల నియమాలు అమలులో భాగంగా మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో పోలీసు, జిల్లా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల నియమావళి ఎన్నికల ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అర్థమయ్యేలా పోలీసు కళాబృందం కళాకారులు ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలతో చైతన్యపరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై నాగరాజు మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, ఎన్నికల సమయంలో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని వారికి వివరించారు. గ్రామాలు ఎన్నికల విషయంలో మంచి చరిత్రను కలిగి ఉండాలని సూచించారు. ప్రలోభాలకు గురి కావొద్దు అన్నారు. సోషల్ మీడియాలో ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు గానీ అనుచిత పోస్టులు గాని చేయవద్దని కోరారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం కలిగి ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ మనోజ్, వెంకన్న పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య,చారి,కృష్ణ, గురులింగం సత్యం పాల్గొన్నారు.

# డబ్బున్న రాజకీయాలకు స్వస్తి

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): స్థానిక ఎన్నికల నేపథ్యంలో, సర్పంచ్ అభ్యర్థులు పడుతున్న పాట్లు అంతా ఇంతా కాదు.. ఎక్కడి నుండి వచ్చారో కానీ, కొన్ని గ్రామాలలో అభ్యర్థులు గత కొద్ది రోజుల క్రితమే గ్రామాలలో మొలకెత్తారు.. ఏండ్ల నుండి ప్రజలలో కలిసి మెలిసి ఉంటూ, వారికి కావలసిన పనులను చేస్తూ, ప్రజాసేవ చేస్తున్న నాయకులకు, కొత్తగా పుట్టుకొచ్చిన నాయకుల వల్ల తలనొప్పి మొదలైంది.. డబ్బుంటే చాలు ప్రజలకు కావాల్సింది ఏమీ లేదు, మద్యం పోస్తే చాలు మనకే ఓటు వేస్తారనే, సిద్ధాంతాన్ని నమ్ముకున్న వ్యక్తులు పల్లెల్లో అలజడిని సృష్టిస్తున్నారు.. ప్రజల నమ్మకాలతో నాయకుడిగా ఎదగాల్సిన, సేవకులు నేడు డబ్బున్న రాజకీయాల నడుమ సతమతం అవుతున్నారు. వానకు పుట్టుకొచ్చిన వలస గొడుగులు, ఎలక్షన్ కోడ్ పడగానే పల్లెలకు వచ్చి పడ్డారు.. ఒక్క రోజు మద్యం, డబ్బుతో ఊరిని అజ్ఞాతంలోకి నెట్టివేసి, బిజినెస్ లు, ఉద్యోగాలు అంటూ పల్లెలు దాటి, ప్రజలను నట్టేట ముంచనున్నారు..!? కనీసం గ్రామంపై అవగాహన లేని వ్యక్తులు, గ్రామస్తులను గుర్తుపట్టని వారు సైతం, తాము లీడర్లమంటూ హంగామా చేస్తున్నారు.. ఓటర్లను కేవలం డబ్బు, మద్యంతోనే ప్రసన్నం చేసుకోవచ్చని చేస్తున్న సర్కస్ లు అంతాఇంతా కాదు.. ఊరిలో ఉండే ఇల్లుకు పెచ్చులూడి, కల చెదిరిపోయిన వాకిలితో ఉన్న ఇండ్లను, ఒక్క రోజు శుభ్రం చేసుకొని తిష్ట వేసి గ్రామాన్ని ఆగం చెయ్యనున్నారు హైదరాబాద్ సెటిలర్లు. ప్రజలనే నమ్ముకున్న గ్రామస్థాయి సామాజిక కార్యకర్తలు, డబ్బున్న రాజకీయాలతో తల పట్టుకుంటున్నారు. ఓటర్లకు భారీ ఎత్తున డబ్బును, మద్యాన్ని అందించి అధికారాన్ని దక్కించుకోవాలని ఆశిస్తున్నారు కొన్ని గ్రామాల అభ్యర్థులు.. డబ్బులు ఇచ్చి, మద్యం సరఫరా చేసిన వ్యక్తులకు కాకుండా, గ్రామానికి సేవ చేసిన వ్యక్తిని, భవిష్యత్తులో సేవ చెయ్యగలడన్న వ్యక్తికి పట్టం కట్టే దిశగా ఆలోచిస్తున్నారు గ్రామ ప్రజలు.. కడుపు నొచ్చినా, కాలు నొచ్చినా దగ్గరుండి చూసుకునే లీడరే మాకు కావాలని అనుకుంటున్నారు.. పండగలకు వచ్చి సేద తీరే నాయకులు, రేపు ఎన్నికలు పూర్తి అయ్యాక బోడ మల్లయ్య అనరని నమ్మకం ఏంటని ప్రశ్నిస్తున్నారు.. దోపిడీ చేసి దాచుకున్న డబ్బును ప్రజలపై చల్లితే, సరిపోతుంది అనుకునే వారికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పనున్నారు.. మనసులో ఉన్న నాయకత్వానికి, ప్రజల మధ్యే నిత్యం మెదిలే నాయకులకు పురుడు పోద్దామనే ఆలోచనలో ఉన్నారు..

**గ్రామాలలో అదే పరిస్థితి..**

మండలంలో అజ్జిలాపురం గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలిమినేటి సత్తిరెడ్డి, శివన్నగూడెంలో లోడె యాదయ్యలు ప్రజల మధ్య జీవిస్తున్నప్పటికీ, ఆర్థికంగా వెనక ఉండటంతో ప్రస్తుతం సర్పంచ్ పదవి అయోమయంలో పడింది.. డబ్బుకు లొంగి ప్రజలు కొత్త వ్యక్తులకు పట్టం కడతారా, లేక ప్రజల నడుమ ఉంటూ ప్రజల అవసరాలు తీర్చే వీరిని ఎన్నుకుంటారా అనేది ప్రశ్నగా మిగిలింది.. కష్టం వచ్చినా, ఆపద వచ్చినా అందుబాటులో ఉండే వీరికే ప్రజలు మద్దతుగా నిలుస్తూ ధైర్యాన్ని చెబుతున్నారు.. డబ్బున్న వ్యక్తులు ఎన్ని ప్రయత్నాలు వేసినా చివరికి ప్రజల నడుమ ఉన్న నేతలకే ఓటు వేస్తామని అంటున్నారు..

**డబ్బుకు, మద్యానికి ఓటును అమ్ముకోకండి.**

కేవలం వెయ్యి, రెండు వేల రూపాయలకు క్వాటర్ మందుకు ఓటును అమ్ముకోవద్దని, రాజకీయ విశ్లేషకులు ప్రజలకు సూచిస్తున్నారు.. డబ్బుపై ఆశతో ఐదేళ్ల జీవితాన్ని తాకట్టు పెట్టుకోవద్దన్నారు.. స్థానికంగా ఉంటూ, ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ, వారి అవసరాలు తీర్చే నాయకుడికే, సేవ చేసుకునే అవకాశాన్ని ఇవ్వాలని సూచిస్తున్నారు.. గెలిచిన తర్వాత హైదరాబాదుకు, వలస వెళ్లే నాయకులను దగ్గరకు రానివ్వకండి అంటున్నారు.. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కడెక్కడ ఉన్నాయో, తెలియని వ్యక్తులను దూరం పెట్టండని, ప్రజలకు అవసరం వస్తే ఏ కార్యాలయానికి వెళ్లాలో తెలియని వారికి ప్రజలు మద్దతు ఇవ్వొద్దని అంటున్నారు.. ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా ఓటు హక్కును, ఐదేళ్ల వారి భవిష్యత్తుకై ఉపయోగించుకోవాలని కోరుతున్నారు..

# రుద్రారంలో గొల్లగూడెం యాదిరెడ్డి గెలుపు కాయం: గ్రామ ప్రజలు

క్రైమ్ మిర్రర్ షాబాద్ : షాబాద్ మండలంలోని రుద్రారం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుందని చెప్పవచ్చు రుద్రారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులు ముగ్గురు బరిలో ఉండగా రుద్రారం గ్రామ ప్రజలు ఎక్కువగా ఆదరించే వ్యక్తి అభిమానించే వ్యక్తి గొల్లగూడెం యాదిరెడ్డి. గత పది సంవత్సరాల క్రితం తన తల్లి సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొంది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందని ఆ తరువాత సర్పంచిగా చేసిన వ్యక్తి ఎలాంటి అభివృద్ధి చేయలేదని రుద్రారం గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. కాబట్టి ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా గొల్లగూడెం యాది రెడ్డిని గెలిపించుకుంటామని రుద్రారం గ్రామ ప్రజలు ముక్తకంఠంతో తెలుపుతున్నారు. ఎప్పుడు పిలిస్తే అప్పుడు నేనున్నానంటూ పలికే యాదిరెడ్డి అన్నకి ఓటు వేస్తామని ఏ చిన్న ఆపదొచ్చిన నేనున్నానంటూ ముందుకొచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాడని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. గత ఐదు సంవత్సరాలు పదవి లేకపోయినా ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి పాటుపడిన వ్యక్తి



గొల్లగూడెం యాదిరెడ్డి కాబట్టి ఆయన గెలుపు పొందే వరకు మాకు అలుపు లేదు అని రుద్రారం గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. గొల్లగూడెం యాదిరెడ్డి గెలుపు కోసం రుద్రారం మరియు దేవుని గడ్డ గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ఆయన వెంట ప్రచారంలో తిరుగుతూ ఆటపాటలతో ఉల్లాసంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గొల్లగూడెం యాదిరెడ్డి తో పాటు బండ కృష్ణ, బండ శివకుమార్, నరసింహులు, మల్లేష్, వెంకటయ్య, పెంటయ్య, జనార్ధన్, కృష్ణారెడ్డి, గోపాల్ మరియు గ్రామ ప్రజలు పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి...



గార్లదిన్నె, డిసెంబర్ 17(క్రైమ్ మిర్రర్): గార్లదిన్నె మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుబ్బమ్మ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు అదేవిధంగా మన దేశానికి రాజ్యాంగాన్ని రాసి మనందరి జీవితాలు వెలుగులు నింపారని, ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండల ప్రజా అభివృద్ధి అధికారి గోపాల్, పెద్దన్న పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ఖాదర్ వలీ కంప్యూటర్ ఆపరేటర్ వేణుగోపాల్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండను అభివృద్ధి చేసే బాధ్యత నాది.

సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న తీరును, భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో వంద దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఆ సదస్సులో తెలంగాణ అభివృద్ధి మోడల్‌ను ఆవిష్కరించడమే కాకుండా భవిష్యత్తులో రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపించే వ్యూహాలను ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలో పేదవారందరికీ అత్యుత్తమ సంక్షేమ పథకాలను అందిస్తున్నాం. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం. దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. పదేండ్ల పాటు పడావు పెట్టిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం. నెలాఖరులోపు సంబంధిత మంత్రులను జిల్లాకు పంపించి అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష చేయిస్తా.. అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఈ పర్యటన సందర్భంగా దేవరకొండలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులు..**

13 కోట్ల రూపాయలతో దేవరకొండ మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణం. 2.5 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు. 50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సీసీ డ్రైన్లు. 2 కోట్ల రూపాయలతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ – అభివృద్ధి పనులు. 2 కోట్ల రూపాయలతో బీఎన్ఆర్ పార్క్ అభివృద్ధి పనులు. 11.33 కోట్ల రూపాయల మేరకు బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళల సంఘాలకు అందజేత లాంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

# దీవించి ఆదరించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**-ఆరూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి పోలేపాక సురేందర్**



క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ అఖిలపక్ష సర్పంచ్ అభ్యర్థిగా పోలేపాక సురేందర్ ను బలపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, ఆరూరు డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ సీ ఎన్ రెడ్డి, తుమ్మల నరసయ్య సేవాసమితి, తుమ్మల శ్రీనివాస్, బందారు నరసింహారెడ్డి, ఆరూరు సింగిల్ విండో చైర్మన్, వెంకట్రాంరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మాజీ సర్పంచులు జినుకల దానయ్య, పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు పోలేపాక చంద్రయ్య, బైకాని ముత్యాలు, తుమ్మల మధు, తుమ్మల నరసింహారెడ్డి, తుమ్మల కృపాకర్ రెడ్డి, తుమ్మల వెంకట్ నారాయణరెడ్డి, తుమ్మల మురళి, సుక్క రామచంద్రం, ఆరూరు గౌడ సంఘం అధ్యక్షులు కల్లెం బాల శంకర్, ఆవుల సత్యనారాయణ, అంజయ్య, ఆరూరు మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్, ఓరుగంటి రామచంద్రం, మద్రి నాగరాజు, ఆరూరు రజక సంఘం అధ్యక్షులు వెలిమినేటి సంతోష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ యూత్ నాయకులు కొయ్యగూర మధు, మీసాల మత్స్యగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సంఘం స్వర్ణకారుల సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ బిజెపి చేసిన ప్రేరేపిత హత్యనే

బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బీసీ సంఘం,ఎస్సీ సంఘం,మాల మహానాడు,స్వర్ణకారుల సంఘాల ఆధ్వర్యంలో సాయి ఈశ్వర చారి మృతిపై భువనగిరి నల్గొండ రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది.బీసీలకు 42 శాతం ఉద్యోగాలు రాజకీయ విద్యకు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పెద్దలు రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చి మడమతిప్పిన దాని గురించి అదే విధంగా బిజెపి పార్టీ బీసీలకు 42 శాతం పార్లమెంట్లో 9 వ షెడ్యూల్ చేర్చడానికి పార్లమెంట్లో మాట్లాడకపోవడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ బిజెపి పార్టీల నిర్లక్ష్య కారణంగానే సాయి ఈశ్వర్ మనస్థాపనతో కిరోసిన్ పోసుకొని కాల్చుకోవడం జరిగిందని,కాలిన తర్వాత అక్కడ స్థానికులు గాంధీ హాస్పిటల్ కి తరలించగా నిన్న సాయంత్రం నాలుగు గంటలకు సాయి ఈశ్వర్ మరణించడం జరిగినది.ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ సాయి ఈశ్వర్ చావుతో కాదు పోరాటంతోనే మన హక్కులు సాధించుకోవాలని అన్నారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామచందర్ అంజలి మాట్లాడుతూ సబండ జాతులతో ప్రభుత్వాలపై పోరాటం చేయాలని అన్నారు, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి మాట్లాడుతూ అదేవిధంగా వలిగొండ మండల మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్,పల్సం రమేష్ మాట్లాడుతూ సాయి ఈశ్వర్ మృతి బాధాకరమని అతని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు.మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి,సిపిఎం జిల్లా నాయకులు గర్దాసు నరసింహ,బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసచారి,నానచర్ల రమేష్,లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రాజ్యాంగపరంగా మేమే ఎంతో మాకంతా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పబ్బు స్వామి,దాసోజు విఠలాచారి,సిహెచ్ వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,సందెయ్య, షాబుద్దీన్, మునుకుంట్ల అశోక్, సత్యనారాయణ రావు,శ్రీనివాస చారి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**చౌటుప్పల్.డిసెంబర్ 06. క్రైమ్ మిర్రర్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం రాజీవ్ స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, రాజీవ్ స్మారక ఆర్గనేషన్ నల్ల నరసింహులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు దేశానికి ఎనలేనివన్నారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ రాజ్యాంగానికి అధిక ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించడానికి రాజ్యాంగంలో ఎన్నో సంస్కరణలను ఆయన ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల స్వామి, చౌటుప్పల్ మున్సిపాల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమల్ల సత్తయ్య గౌడ్, ఊదరి యాదయ్య, ఎండి ఎజాస్, ఊదరి మహేష్, బెడద లింగస్వామి,నవీన్ పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమానత్వం అని చాటి చెప్పిన అంబేద్కర్



**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని శనివారం మిర్యాల గ్రామంలో ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక జై భీమ్ యూత్ సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు ఇరుగు వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య ద్వారా అభివృద్ధి, వర్గ వివక్ష నిర్మూలన కోసం అంబేద్కర్ చేసిన పోరాటం దేశ చరిత్రలో అక్షరాల చెరగని దిక్సూచి అయింది అని వారు పేర్కొన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా నిలబడాలని, అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఇరుగు నగేష్,నాయకపు నాగరాజు,సురేష్, మహేష్ రాజేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగానిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి,బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు అంజయ్య మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్,బేడ బుడగ జంగాల నాయకులు మత్తు రాములు, మల్లేష్,పోలేపాక సత్యనారాయణ, కూచిమల్ల భగవంతు, మల్లం నరేష్, కూచిమల్ల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని అంబేద్కర్ యువజన సంఘాలు,కులసంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గుగ్గిళ్ల సురేష్ మరియు మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరం పనిచేద్దామని పిలుపునిచ్చారు.ప్రతిఒక్కరూ రాజ్యాంగం ద్వారా తమ హక్కులను పొందుతున్నారంటే అంబేద్కర్ వల్లనే అని గుర్తుచేశారు. రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీనవర్గాలు అభివృద్ధి చెందుతారని, ఆయన సిద్ధాంతాలను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నేరడ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి వీరమల్ల అరుణ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడు అండగా ఉ%శీ%డి సేవ చేస్తానని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన ఉందని ఒక్క అవకాశం ఇస్తే నేరడ గ్రామ రూపురేఖలు మారుస్తానని నేరడ స్వతంత్ర గ్రామ సర్పంచ్ అభ్యర్థి వీరమల్ల అరుణ్ అన్నారు. గురువారం ఆయన నేరడ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఓటేయండి.. మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష' అన్నారు. సర్పంచ్ గా తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు. పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల అప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తుంటారని. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవని. ఈ విషయం గ్రామస్తుల అందరికీ తెలుసునని ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. నా యొక్క గుర్తు ఫుట్ బాల్ సీరియల్ నెంబర్ 4 గా నియమించారు అని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి వీరమల్ల అరుణ్ తెలిపారు

# కండర క్షీణత బాధితులకు వి.టు.హెల్ప్ యు చేయూత



**చౌటుప్పల్. డిసెంబర్ 6. క్రైమ్ మిర్రర్ :** కండరాల క్షీణత బాధితులకు సమాజ సహకారం అవసరమని వీటు హెల్ప్ యు సేవా సంస్థ ప్రతినిధులు కర్నాటి శ్రవణ్ కుమార్, బాలచంద్రారెడ్డి లు అన్నారు. కండరాల క్షీణత వ్యాధికి గురై ఇబ్బందులు పడుతున్న 50 మందిని గుర్తించి వారికి ఒక లక్ష రూపాయల విలువైన నిత్యావసర సరుకులను వీటి హెల్ప్ యు సేవా సంస్థ ద్వారా చౌటుప్పల్ లోని జయశ్రీ గార్డెన్స్ లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా సివియర్ డిజేబుల్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కత్తుల బాలకృష్ణ మాట్లాడుతూ... వీ టు హెల్ప్ యు సేవా సంస్థ కండర క్షీణత బాధితులకు సహకారం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, బాలచంద్ర రెడ్డి, కృష్ణ ప్రసాద్,అభిషేక్, హర్ష,కళ్యాణ్,సిరీష, కాసీం, సమీరా, కర్ణాటక నరసింహ, బాలకృష్ణ తదితర వాలంటీర్స్ పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన పాశం సంజయ్ బాబు



**చౌటుప్పల్.డిసెంబర్ 6. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా చౌటుప్పల్ మండలం,లక్కారం గ్రామానికి చెందిన పాశం సంజయ్ బాబు ముదిరాజ్ శనివారం మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తన ఎన్నికకు సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలామోని శ్రీకాంత్, గంగానమోని శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల కనకదుర్గ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కోమటి రెడ్డి చిన్నవెంకటరెడ్డి మాజీ మున్సిపాలిటీ చైర్మన్, పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి పోకల అశోక్, పోకల యేసురత్నం, జంపాలా వెంకన్న, పోషబోయిన నరసింహ, ఎస్ కె ఫరీద్, చిత్రాగంటి నాగరాజు, నూనె శ్రీకాంత్, దాసరి వెంకన్న, రుద్రారపు లింగస్వామి జిట్టా శ్రీకాంత్,గాదె రవి, కాటమయ,హరి, అప్సర్ తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన విద్యార్థులు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు నిర్వహిస్తున్న సమర్థనం ట్రస్ట్ వారి ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి మహాపరినిర్వాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సామాజిక సేవకులు కనిశెట్టి హరనాధ రావు పాల్గొని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరనాధ రావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవిత చరిత్రను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు, మహనీయుడు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ఎంతో మంది బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ప్రపంచ దేశాల్లోనే గొప్ప రాజ్యాంగం అందించిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్. ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్, ఆంగ్ల అధ్యాపకులు రచ్చ సతీష్ మోహన్, విట్స్ మేనేజర్ కల్లేపు అఖిల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా



**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల ఆశీస్సులు,ఆదరణతో తమను గెలిపించాలంటూ వెంకేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యిమ్మిడి జయకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. గ్రామ సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు చూపేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నీటి సరఫరా,రహదారుల అభివృద్ధి,పారిశుద్ధ్య వ్యవస్థ,యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మహిళల కోసం అభివృద్ధి కార్యక్రమాలు అమలు, సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందేలా చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే తమ ప్రధాన ధ్యేయమని జయకుమార్ స్పష్టం చేశారు. అభివృద్ధి దిశగా గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంట బుచ్చిరెడ్డి, బాణాల వీరారెడ్డి,కుంట పవన్ రెడ్డి, పాల్వాయి వెంకన్న, పాల్వాయి పరుశరాములు,యనగందుల సోమయ్య, పాల్వాయి కార్తీక్, రాజశేఖర్,గంగాధరి శ్రీధర్, మాతంగి మహేష్, పాల్వాయి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలి

**సిపిఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పేద, మధ్యతరగతి ప్రజలకు ఆశాజ్యోతి గా ఉన్న డా, బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శనివారం నాడు బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. పేద, మధ్యతరగతి అనే తేడాలేకుండా కుల, మతాలకు అతీతంగా ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ దేవుడు లాంటి వాడని చెప్పారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన ఓటు అనే ఆయుధాన్ని నేడు కొంతమంది డబ్బు, మద్యం ఇతర ప్రలోభాలకు రాజకీయం గా ఉపయోగించుకోవడం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్,జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను,నెలికంటి నర్సింహ, పంది నరేష్, సుర్కంటి మోహన్ రెడ్డి,మేడి సుగుణమ్మ, సరస్వతి, లక్ష్మి, శంభయ్య, నాతి కిరణ్,లింగస్వామి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానే రామకృష్ణను అఖండ మెజారిటీతో గెలిపించండి:

- ఎమ్మెల్సీ తాతా మధు.
- మానే ప్యానల్ గెలుపు కోరుతూ ఎమ్మెల్సీ తాతా మధు విస్తృత ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు తాతా మధుసూదన్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. శనివారం 15వ వార్డులో ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ మద్దతుతో బరిలో ఉన్న సిపిఎం జిడిపి బలపరిచిన. బి ఆర్ ఎస్.కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ.ను. లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి మరియు. కూటమి 15వ వార్డు సభ్యురాలు ఊకే. పుష్పలతను. గ్యాస్ పొయ్యి గుర్తు ఓటు వేసి. వీరితో పాటుగా 20 మంది కూటమి వార్డు సభ్యులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు. భద్రాచలంలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోట్ల రూపాయల కాంట్రాక్టర్ అని. మరో పార్టీ నాయకుడు బిజెపి అభ్యర్థి కోట్లకు అధిపతి అని. ఈ నాయకులు కోట్లు ఖర్చుపెట్టి గెలిచిన ప్రజలకు అందుబాటులో ఉండరు అన్నారు. అందుకే భద్రాచలం పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న స్థానికుడు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే సామాన్యుడు ప్రజల కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి పేద ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చిన భద్రాచలం నియోజకవర్గం లో రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన వ్యక్తి నిస్వార్థపరుడు అందరికీ అందుబాటులో ఉండే. బిఆర్ఎస్ కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణను. గెలిపించండి స్థానిక అభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తారని, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దగలరని ఆయన పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రణాళికలను వివరిస్తూ ఓటర్లను ఆకర్షించారు.

**15వ వార్డు అభ్యర్థి పుష్పలతను గెలిపించండి:**

15వ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్న ఊకే పుష్పలతను గెలిపించాలని ఈ వార్డు అభివృద్ధికి చేయడానికి ఆమె సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నారని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు. వార్డు ప్రజలంతా కలిసికట్టుగా పుష్పలత ని గెలిపించాలని మధు విజ్ఞప్తి చేశారు.?ఈ ప్రచారంలో స్థానిక బి.ఆర్.ఎస్. సిపిఎం జిడిపి కూటమి నాయకులు రావులపల్లి రాంప్రసాద్ సునీల్ ఏజే రమేష్ గడ్డం స్వామి , గుండు శరత్ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు పర్యటనతో అభ్యర్థుల్లోనూ, కార్యకర్తల్లోనూ కొత్త ఉత్సాహం నిండింది.

# పంచాయితీ అభివృద్ధే నా లక్ష్యం..

- సర్పంచ్ అభ్యర్థి తుర్రం.రవికుమార్..
- బి ఆర్ ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఈనెల 11న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆర్.కొత్తగూడెం పంచాయతీ నుండి సర్పంచ్ గా పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుర్రం రవికుమార్ తన సహచర బృందంతో గెలుపే దిశగా అడుగులు ముందుకు వేస్తూ జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు.ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ కొత్తగూడెం, దానవాయిపేట, సున్నం గుంపు, అప్పాల కొత్తగూడెం ఈ నాలుగు హబిటేషన్ లోని పేరుకుపోయిన ఎన్నో సమస్యలను ప్రధానంగా వీధి రోడ్లు,మురికి కాలువలు శుభ్రపరచుట, ఇందిర మ్మ ఇల్లు,మంచి నీటి సమస్యలు, బోరింగ్ చేతి పంపులు, వీధి లైట్లు, విక లాంగులకు, వితంతువు లకు,వయోవృద్ధులకు పెన్షన్లు రాని ప్రజల సమస్యలను ప్రభుత్వ సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసు కువెళ్లి ప్రజల పక్షాన పోరాడి సమర్థవంతంగా ప్రజా పాలన అందిస్తానని ప్రజలకు తెలుపు తున్నారు. యువ నాయకత్వంలో రాజకీయ అనుభవం, సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు కాలం పాటు పనిచేసిన అనుభవం పంచాయితీ పరిధిలోని కుల మత బేధ రాజకీయ పార్టీలకు అతీతంగా శక్తి వంచన లేకుండా నా అనుభ వాన్ని రంగరించి ప్రజలకు సేవ చేస్తానన్నారు. గ్రామస్తులు పేద గిరిజన కుటుంబంలో జన్మించి న నాకు పేదల సమస్యల పట్ల మంచి అవగా హన ఉందని గత 20 సంవత్సరాలుగా పదవి ఉన్నా లేకపో యినా ప్రజాసేవలే చేస్తున్నానని ప్రజలకు వివరిస్తున్నారు. పంచాయతీ చట్టాలు గిరిజన చట్టాలపై అవగాహన కలిగి ఉన్నాన న్నారు.ప్రజలు ఆలోచించి సమర్థవంతమైన నాయకత్వానికి ఎన్నుకొని గ్రామ పంచాయితీని అభివృద్ధి పథంలో ముందు తీసుకువెళ్ళే నాయకులను ఎన్నుకోవాలని అన్నారు

# పోలీసుశాఖలో హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం

- ఎస్పీ రోహిత్ రాజు.
- ఘనంగా 63వ హెూంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06 :** పోలీసు శాఖలో హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 63వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముందుగా ఎస్పీ శాంతి కపోతాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖలో భాగంగా పనిచేస్తున్న హెూంగార్డ్స్ ఆఫీసర్స్ నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సుందరంగా అలంకరించిన వాహనంలో పరేడ్ నందు పాల్గొన్న 06 హెూమ్ గార్డ్స్ ప్లాటూన్స్ ను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు.వరదలు సంభవించినపుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హెూంగార్డ్ ఆఫీసర్స్ అంకితభావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతాయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో కూడా ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు. హెూంగార్డ్స్ ఆఫీసర్స్ సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవీ విరమణ పొందుతున్న 02 మంది హెూంగార్డ్స్ ఆఫీసర్లకు, హెూంగార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో బహుమతులు సాధించిన వారికి ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. హెూమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఆర్ఐ నరసింహారావు,ఇతర అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అక్కడ ఏర్పాటు అల్పాహార విందులో పాల్గొన్నారు.

# బి.ఆర్. అంబేద్కర్ కి నివాళులర్పించిన సర్పంచ్ అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06 :** రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, టీడీపీ%-%జనసేన బలపరుస్తున్న బీజేపీ కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్ భద్రాచలం అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “డా. అంబేద్కర్ రాజ్యాంగ దృష్టి దేశ ప్రజాస్వామ్యానికి శాశ్వత పునాది. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా సాధికారత మార్గాలను అనుసరించటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత. ప్రత్యేకించి దళితులు, గిరిజనులు, పేదలు అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అంబేద్కర్ భావజాలమే మా కార్యాచరణకు మార్గదర్శకం” అని తెలిపారు. అలాగే భద్రాచలంలో సామాజిక న్యాయం, విద్య, ఉపాధి అవకాశాల పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ%-%టీడీపీ%-%జనసేన నాయకులు కుంజా ధర్మా, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాస్, కుంజా సంతోష్, ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రాంమోహన్ రావు, నిడదవోలు నాగబాబు, బండి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శక పాలన అందించి అభివృద్ధిలో ముందుకు



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామ ప్రజల అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకొని పారదర్శక పాలన అందిస్తానని సోమ్లా తండా సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ రజిత అన్నారు. శనివారం సోమ్లాతండ పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అనేక ఏండ్లు ఒకే కుటుంబం పాలన కొనసాగిస్తూ ప్రజల అవసరాలు తీర్చలేదని, తండా వాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ కాలం గడిపారని నిలదీశారు. ఏ పదవి లేకుండా ప్రజల పక్షాన నిలబడి వాళ్లకు అండగా నిలబడ్డ చెప్పడం కాదు తండాకు ఏ వసతులు కావాలో ఏమి చేయాలో నేను చేసి చూపిస్తానని వాగ్దానం చేశారు. ఒక్క అవకాశం ఇవ్వండి మీకోసం పనిచేసే మీ రుణం తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పా నాయక్, పార్వతి, లిమా,మంగణ, రామ్ చంద్, కోటేశ్వరరావు దేవా మల్సూర్ భీమా పుల్ సింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కి నివాళులర్పించిన టీఎన్జీవోస్



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06** భద్రాచలం డివిజన్ టి ఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహారావు, బాలకృష్ణ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు స్వాతంత్రం సిద్ధించడంలో వారి ప్రాణాలు త్యాగం చేశారని, అటువంటి స్వాతంత్రం సిద్ధించిన భారతదేశానికి దశ దిశ దిక్సూచి చూపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ప్రతి ఒక్క భారతీయుడు గుర్తించుకోవాల్సిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా, కార్యవర్గ సభ్యురాలు భవాని మాట్లాడుతూ భారతదేశమే గాక యావత్తు ప్రపంచం మొత్తం మెచ్చి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మబ్బు ప్రసాద్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వమే సమాజసేవ అనే నినాదంతో పనిచేసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా అణగారిన ప్రజల హక్కుల కోసం గళం విప్పి మతాలు కాదు మానవత్వమే ముఖ్యమని అహర్నిశలు ప్రజల కోసం వారి హక్కుల రూపకల్పన కోసం స్వేచ్ఛ సమానత్వమే సమాజసేవ అనే నినాదంతో పనిచేసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్, బడంగ్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఐసిసి విచార్ విభాగ్



కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, నవారు మల్లారెడ్డి, బొల్లపల్లి కుమార్, దిండు శ్రీనివాస్ గౌడ్, అమృత నాయుడు, గిరి ముదిరాజ్, రవి కుమార్, భాను తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రాసి భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్

**అంబేద్కర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం**

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** స్వయంకృషితో దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేజ్ లో బాబ్జి ఆధ్వర్యంలో, బోయిన్ పల్లి లో దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఉన్న ఆయన విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమీ లేని స్థాయి నుంచి దేశఅత్యున్నత స్థాయికి ఎదగడం అంటే సామాన్య విషయం కాదని అలాంటి వ్యక్తి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రాసి భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, బోయిన్పల్లి డివిజన్



ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్, అప్పారావు, శివ చౌదరి, నలినీకాంత్, శ్రీరాములు, రాజు ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ రాజేందర్, అస్లాం సోఫీ, షహేన్షా, గౌస్ ,అక్రమ్, అస్లాం పాషా, రజిత, సంధ్య, కల్పన, సభ తదితరులు పాల్గొన్నారు.

# అజ్జిలాపురం సర్పంచ్ అభ్యర్థి నిర్వాహకం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికల జోరు అంతా ఇంతా కాదనే చెప్పుకోవాలి.. ఈ నేపథ్యంలో ఓటర్లకు మద్యం పంపిణీ చెయ్యడం కోసం, తరలిస్తున్న మధ్యాన్ని మాల్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు.. డబ్బు, మందుతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే నేపథ్యంలో, మర్రిగూడ మండలం, అజ్జిలాపురం గ్రామసర్పంచ్ అభ్యర్థి నిర్వాహకం పోలీసుల చేతిలో బట్టబయలైంది.. సుమారు 24 కాటన్ల బీర్లను పోలీసులు శనివారం పట్టుకున్నారు.. కోట్లకు అధిపతి అయిన అజ్జిలాపురం అభ్యర్థి నిర్వాహకానికి, డిపార్మెంట్ శనివారం తెర వేశారు.. లోతైన విచారణతో సదరు అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రజల్లో పేరు, ప్రజల బాధలు, పడే కష్టాలు ఏమాత్రం తెలియని వ్యక్తులు, బస్తా డబ్బులు చల్లి, ఎన్నికల్లో గెలవాలి అనుకోవడం అవివేకమనే చెప్పుకోవాలి.. పుట్టిన ఊరిలో ఏ గల్లీ ఎక్కడ ఉందో, ప్రజలు ఏ స్థితిలో ఉన్నారో తెలియని వ్యక్తులు, ఉన్నట్లుంది గ్రామాలలో చేరి, స్థానికంగా ఉంటూ, ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తులపై డబ్బు రాజకీయం చెయ్యడం అక్కడక్కడ చూస్తూనే ఉన్నాము.. అలాంటి విధానాలకు ప్రజలు చెక్ పెట్టుకుంటూనే వస్తున్నారు.. ఆర్థికంగా ఎదిగిన వారిని




కాకుండా, జనాలలో ఎదిగిన లీడర్లను ఎన్నుకునే పనిలో పడ్డారు ఓటర్లు. కాసింత పనిని కూడా తన పనిలా భావించే నాయకుడికి పట్టం కట్టాలని ఆలోచిస్తున్నారు..

# తల్లిదండ్రుల స్మరణలో.. సేవా తర్పణం

**దిగ్విజయంగా 25వ వారం అన్నసమారాధన**

**125 మందికి కంటి పరీక్షలు.. 900 మందికి అన్నదానం**

**సేవలో ఉన్న సంతృప్తి ఎందులోనూ లేదు: రాహుల్ ప్రదీప్**



**కూకట్‌పల్లి, డిసెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :**జన్మనిచ్చిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం, చూపు మందగించిన వారికి వెలుగునివ్వడం ఎంతో సంతృప్తినిస్తోందని, అమ్మానాన్నల పేరుతో చేస్తున్న ఈ సేవలో ఉన్న ఆనందం మరెందులోనూ లేదని మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాహుల్ ప్రదీప్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు కీ.శే. దాసరి శ్రీనివాస్ రావు, ప్రసన్న జ్ఞాపకార్థం ఆయన చేపట్టిన సేవా యజ్ఞం శనివారంతో 25వ వారానికి చేరుకుంది. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ భాగ్యనగర్ కాలనీలోని జేసీ బ్రదర్స్ వెనుక ఉన్న ప్రాంగణంలో నిర్వహించిన 25వ వారం అన్నసమారాధన, ఉచిత కంటి వైద్య శిబిరం దిగ్విజయంగా ముగిశాయి. గ్లోబల్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి జరిగిన ఈ శిబిరంలో సుమారు 125 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ తిరుమలరావు, గ్లోబల్ హాస్పిటల్ సెంట్రల్ హెడ్ మాధవి చౌదరి పర్యవేక్షణలోని వైద్య బృందం ప్రజలకు సమగ్ర పరీక్షలు చేసి, దృష్టి లోపాలు, గ్లాకోమా వంటి సమస్యలను గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తగు వైద్య సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో దాదాపు 900 మందికి పైగా పాల్గొని భోజనం చేశారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను స్మరించుకుంటూ, సాటివారికి సాయపడాలని రాహుల్ ప్రదీప్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు, వయోజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్

**సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలి**

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** డిసెంబర్ 21 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా,పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సమక్షంలో సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి దంతూరి సత్యయ్యతో కలిసి సమన్వయ సమావేశం నిరహించారు.ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు.లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ,ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమకారుడు అమరవీరుడు సాయి ఈశ్వరా చారి మృతదేహాన్నికి ఘన నివాళి

**రూ. 25,000 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసిన జనసేన నాయకులు ప్రేమ కుమార్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** బీసీ లకు 42% రిజర్వేషన్ల కోసం సాగుతున్న ఉద్యమంలో భాగంగా తన ప్రాణాలని అర్పించిన అమరవీరుడు సాయి ఈశ్వరా చారి పార్థివ దేహానికి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ నందగిరి సతీష్ నివాళ్ళులు అర్పించారు. సాయి ఈశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి అమరవీరుని కుటుంబానికి మనోధైర్యం కల్పించి అర్థిక సహాయం గా ప్రేమ కుమార్ వారికి 25,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. బీసీ హక్కుల కోసం పోరాడుతూ అమరుడైన సాయి ఈశ్వరా చారి త్యాగం వృథా కాకుండా ఉండేలా పార్టీ తరపున న్యాయపోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయం కోసం, బీసీ వర్గాల హక్కుల సాధన కోసం ఒక యువ ఉద్యమకారుడు ప్రాణత్యాగం చేయడం ఎంతో బాధాకరమని, అలాంటి త్యాగాలు ప్రభుత్వాన్ని కదిలించేలా ప్రజా ఉద్యమాలు మరింత బలపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దుర్గా ప్రసాద్ , వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, వీర గడ్డం, కార్యకర్తలు, హాజరై సాయి ఈశ్వరా చారికి నివాళులు అర్పించారు.

# సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టు



**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడు నల్లగొండ జిల్లాలోని దేవరకొండ పర్యాటక సందర్భంగా చిట్యాల పోలీసులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ, మండల నాయకురాలు మేడి సుగుణమ్మ లను ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కోసం వెళ్ళే తమను అక్రమంగా అరెస్టు చేయడం సబబు కాదు అని అన్నారు.తరువాత వ్యక్తి గత పూచీ పై యస్ ఐ రవికుమార్,ఏ యస్ ఐ వెంకన్న లు విడిచినట్లు తెలిపారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**కూకట్ పల్లి, డిసెంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల మహంకాళి నగర్ చౌరస్తా, ఇందిరా హిల్స్, పిజెఆర్ నగర్, జన్మభూమి కాలనీ, దత్తాత్రేయ కాలనీలలో గల అంబేద్కర్ విగ్రహాలకు శేర్లింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామ స్వామి, రాములు గౌడ్, వెంకటేష్, జగదీష్, ఖాజా, సమ్మద్, రాము, రాజు, కుమార్, కళ్యాణ్, ధనరాజ్, రహీం, దేవి, లక్ష్మి, బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి వినూత్న ప్రచారం



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రజా వాణి పార్టీ అభ్యర్థి మీసాల కృష్ణ శనివారం వినూత్న రీతిలో ప్రచారం కొనసాగించారు.బాండ్ పేపర్ లో తన వాగ్దానాలను పొందుపరిచారు.గెలిచిన తర్వాత పార్టీ మారకుండా ఉంటానని, పంచాయితీ నిధులను పారదర్శకంగా ఖర్చు పెడుతూ గ్రామ సభలలో ప్రతి ఒక్కరికి తెలియపరుస్తానని తెలిపారు. ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై ఫిర్యాదుల స్వీకరించి పరిష్కరిస్తానని తెలిపారు. ఎన్నికల ఖర్చుకు ప్రతి ఒక్కరూ 10రూ,,లు విరాళం ఇవ్వాలని కోరారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించిన దళిత సంఘాల నాయకులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలైన ఇప్పాయిపల్లి ముజాహిద్పూర్ కుస్మసముద్రం గ్రామాలలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కుల్కచర్ల మండల కేంద్రంలో దళిత యువశక్తి యువజన సంఘం మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసి దశా దిశను మార్చారని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశ ప్రశాంతంగా ఉందంటే అది ఒక భారత రాజ్యాంగం ద్వారానేనని వారు గుర్తు చేశారు. అందుకే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు ఎర్రవండ్ల రాములు, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, మాజీ ఎంపిటిసి వార్ వల్ల అంజిలయ్య, దళిత యువ శక్తి యువజన సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి శివని వెంకటయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, బిజెపి పార్టీ జిల్లా నాయకులు గాదే మహిపాల్,మాజీ ఎంపిటిసి కృష్ణయ్య, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాస్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ కామన్ పల్లి వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు ఎర్రం రాములు, దళిత సంఘం జెట్టిగల్ల వెంకటయ్య, నాగని ఆంజనేయులు,శివాని ఎల్లయ్య, నాగని బిచ్చయ్య, దొమ్మ బాబు,కొమ్ము అంజిలయ్య, పోతగల వెంకటయ్య, పోతగల గోపాల్, బి ఎస్ పి పార్టీ పరిగి ఇన్చార్జి దండు వెంకట్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దుళ్ల కాడి మొగులయ్య,కర్రే రాములు, కె.వినోద్, పాత్రికేయులు దోరెపల్లి శ్రీను, కే.జానీ, పోతగల కృష్ణ,బురకొండ సత్యయ్య, దొమ్మ శ్రీను,శివాని నర్సిములు,దొమ్మ వెంకట్,కోర్దుటి బాను, సాలెటి వెంకటయ్య,నాగని మురళి, నాగని మహేష్,బొవని రాహుల్,కొమ్ము ప్రవీణ్, కొమ్ము మల్లేష్ దొమ్మ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం గౌరవించాలి : ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి


**బడంగ్ పెట్ ను ప్రత్యేక జోన్ గా వెంటనే ప్రకటించాలి - శ్రీరాములు అందెల**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న 27 అర్బన్ మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేస్తూ వాటికి జోన్ లను కేటాయిస్తూ విడుదలైనటువంటి జీవోలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను సౌత్ జోన్ లో ఉన్నటువంటి చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బడంగ్పేట్ కో బచావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించినటువంటి మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ మెప్పు కోసమే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని మెజారిటీ ప్రజల అభిప్రాయానికి గౌరవించి వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి యావత్ తెలంగాణ ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్తారని మండిపడ్డారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ బడంగ్ పేటను చార్మినార్ లో విలీనం చేయడం ద్వారా మరో 20 సంవత్సరాలు మన ప్రాంతం వెనుకబడుతుందని ఎలాంటి అభివృద్ధికి నోచుకోమని తెలిపారు. పాతబస్తీ లోని హిందువులందరూ అక్కడి బాధలు భరించలేక ఈ ప్రాంతంలో ప్రశాంతంగా నివసిస్తున్నారని మళ్లీ ఈ ప్రాంతాన్ని తీసుకెళ్లి చార్మినార్ లో కలిపి వారి మనోభావాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దెబ్బతీసిందని ఆరోపించారు. వెంటనే బడంగ్ పేట్ ను ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ నాయకులు, వివిధ కాలనీ అధ్యక్షులు, వివిధ కుల సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతును తెలిపారు.

# బీసీ జేఏసీ సంఘం ఆధ్వర్యంలో ఈశ్వర చారి కి నివాళి

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** స్థానిక నేరేడుచర్ల పట్టణంలోని ప్రధాన కూడలిలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల కొరకు ఆత్మహత్య చేసుకున్న ఈశ్వర్ చారి మృతి పట్ల నేరేడుచర్ల బీసీ,ఎస్ సి,ఎస్ టి జేఏసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మహత్య చేసుకున్న ఈశ్వర చారి మృతి చాలా బాధాకరమని అన్నారు. బీసీలను రాజకీయంగా ఇంకా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల హామీ ఇస్తానని మోసం చేసిందన్నారు. కావున ఇప్పటికైనా బీసీలు కళ్ళు తెరిచి 42 శాతం రిజర్వేషన్ కొరకు పోరాటం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యామిని వీరయ్య,గుర్రం మార్కండేయ,రాపోలు నవీన్ కుమార్,జింకల భాస్కర్,తక్కెళ్ళ నాగార్జున,చిలక రాజు శ్రీను,శ్రీకాంత్,అవిరెండ్ల నాగేంద్రబాబు,యశ్వంత్,కొమరాజు వెంకట్,పిల్లలమర్రి పుల్లారావు,కొప్పు లక్ష్మి నారాయణ,అమృత చారి,బత్తిని శ్రీనివాస్ గౌడ్,బ్రహ్మ చారి,శ్రీనివాస చారి,యరమాద చంద్రమౌళి,లక్ష్మా చారి,గొట్టే సురేష్ యాదవ్,నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడుదాం.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిని, రాజ్యాంగ పరిరక్షణ సభ్యులు, దళిత రత్న అవార్డు గ్రహిత నాగిళ్ళ మారయ్య ఆధ్వర్యంలో, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కొవ్వత్తులతో నివాళులర్పించారు. రాజ్యాంగ శిల్పిగా, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, లింగయ్య, కొండల్, యాదగిరి, ముత్యాలు, యాదయ్య, రాములు, గ్యార యాదయ్య, సుధాకర్, అభి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల క్లస్టర్లను పరిశీలించిన షేక్ యాస్మిన్ భాష

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాష్మిన్ బాష శనివారం ఆయా మండలాల్లో పర్యటించి ఎన్నికలకు సంబంధించి స్కృటినీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కుల్కచర్ల మండలంలోని కాముని పల్లి క్లస్టర్, పరిగి మండలం రంగా పూర్ క్లస్టర్ నందు స్కృ టిని పరిశీలించి తగు సూచనలు చేశారు. అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి క్షుణంగా పరిశీలించాలని, ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ ఎలాంటి పొరపాట్లు జరుగకుండా స్క్రూటి ని సజావుగా జరిగేలా చూడాలన్నారు,నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఉన్నాయా లేవా అని నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్,నోడల్ అధికారులు, స్థానిక మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

